www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 9 సెప్టెంబరు 2023
5
వైఎస్ఆర్

నేడు జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - కడప

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లావ్యాప్తంగా ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. గీత, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.ప్రదీప్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లావ్యాప్తంగా 24 బెంచీలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇందులో కడపలో 6, ప్రొద్దుటూరు 4, రాజంపేట1, రాయచోటి 3, బద్వేల్ 2, పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లి, మైదుకూరు, సిద్ధవటం, నందలూరు, రైల్వేకోడూరులలో ఒక్కొక్క బెంచిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు, కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకొని సత్వర న్యాయం పొందాలని కోరారు.

కడప అసెంబ్లీ బరిలో మాధవి?

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగింత

ప్రజాశక్తి - కడప అర్బన్

అభ్యర్థుల ఎంపికపై చంద్రబాబునాయుడు దృష్టి సారించారు. జనసేనతో సంబంధం లేకుండా తన వాళ్లను నిలబెట్టేందుకు యత్నిస్తున్నారు. తాజాగా ఇద్దరు ఇన్ ఛార్జులను నియమిస్తూ టిడిపి ఎపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. కడప ఇన్‌ఛార్జిగా ఆర్.మాధవిరెడ్డి, గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా రిటైర్డ్ ఐఎఎస్ బి.రామాంజనేయులను నియమించడం విశేషం. చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ ఉత్తర్వులు ఇస్తున్నట్టు ఆయన వెల్లడించారు. ముఖ్యంగా కడప ఇన్‌ఛార్జిగా మాధవి నియామకం చర్చనీయాంశమైంది. కడప పార్లమెంట్ టిడిపి అభ్యర్థి ఆర్.శ్రీనివాస రెడ్డి, సతీమణి మాధవిని కడప అసెంబ్లీ బరిలో నిలపాలని చంద్రబాబు నిర్ణయించుకోవడం గమనార్హం. శ్రీనివాస రెడ్డి తండ్రి ఆర్.రాజగోపాల్‌రెడ్డి గతంలో మంత్రిగా పని చేశారు. వైఎస్ఆర్ కుటుంబానికి వ్యతిరేకంగా కడపలో రాజకీయం నడిపారు. గతంలో కడప పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా శ్రీనివాసరెడ్డి పోటీ చేసి వైఎస్ఆర్ కుటుంబానికి ఎదురొడ్డారు. మరోసారి కూడా ఆయన కడప ఎంపీ అవినాష్‌రెడ్డిపై పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో తన భార్య మాధవికి కడప అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని అధిష్టానంపై ఆయన ఒత్తిడి తెచ్చారు. మరోవైపు వైసిపి మాత్రం ముస్లిం మైనార్టీకి టికెట్‌ను ఖరారు చేసింది. కడప నుంచి అంజాద్‌బాషా రెండుసార్లు గెలుపొందారు. రెండోసారి వైఎస్ జగన్ కేబినెట్‌లో డిప్యూటీ సీఎంగా చోటు దక్కించుకున్నారు. మూడోసారి కూడా ఆయనే బరిలో ఉండనున్నారు. రానున్న ఎన్నికల్లో అంజాద్‌బాష, మాధవీరెడ్డి మధ్య గట్టి పోటీ జరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా కడప టికెట్‌ను టిడిపి ఏకైక కార్పొరేటర్ ఉమాదేవి ఆశించారు. అయితే టిడిపి అధిష్టానం మాత్రం మాధవి వైపు మొగ్గు చూపడం గమనార్హం.

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు..

టిడిపి కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా రెడ్డప్ప గారి మాధవి రెడ్డిని నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిని నియమించినట్లు ఉత్తర్వుల్లో తెలియజేశారు.

గణేష్ ఉత్సవాలను
ప్రశాంతంగా నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో వినాయక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు శాంతి కమిటీ సభ్యులు సమన్వయ సహకారాలు అందించాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు. జిల్లాలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్ లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ తోపాటు జెసి జి.గణేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జి.ఎస్.ఎస్.ప్రవీణ్ చంద్, ఎఎస్‌పి తుషార్ డూడి, డిఆర్ఒ గంగాధర్ గౌడ్, ట్రైనీ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో గణేశ చతుర్థి ఉత్సవాలను నిర్వహించుకోవాలని చెప్పారు. అందుకోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలు సజావుగా జరిగేలా ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలందరూ మట్టి విగ్రహాలను ఉపయోగించాలని ఆయన పిలుపునిచ్చారు. మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు కమిటీలు ముందుకు వస్తే నామినల్ రుసుం తో అనుమతులు ఇస్తామని చెప్పారు. సింగల్ విండో పద్దతిలో విగ్రహాల ఏర్పాటుకు అనుమతుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మత సామరస్యానికి ప్రతీకగా అన్ని మతాల ప్రజల సహకారంతో గణేష్ ఉత్సవాలలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఉత్సవాలు జరిగేలా చూడాలన్నారు. నిమజ్జనం మార్గంలో కరెంట్ తీగలు, కేబుల్ వైర్లుఅడ్డు రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్సవ విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాల్లో క్రేన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అలాగే అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గణేష్ ఉత్సవాలకు సంబంధించి ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే అధికారులకు, పోలీసు సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. వినాయక ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీస్ శాఖ ఇచ్చే సూచనలను తప్పక పాటించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, శాంతి భద్రతలకు, మతసామరస్యానికి ఇబ్బంది కలగకుండా వినాయక ఉత్సవాలు నిర్వహించాలన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనలను ఉత్సవ కమిటీ సభ్యులు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని శాంతి కమిటీ సభ్యులను ఆయన కోరారు. సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణలో శాంతి భద్రతల ఏర్పాట్లపై పలువురు శాంతి కమిటీ సభ్యులు చెప్పిన తమ అభిప్రాయాలను కలెక్టర్ స్వీకరించారు. సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు ధర్మాచంద్రా రెడ్డి, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, శాంతి కమిటీ సభ్యులు లక్ష్మణ్ రావు, లక్ష్మినాథ్ రెడ్డి, బాలకృష్ణ, రామ్ మహేష్, సతీష్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిలపై దృష్టి : ఎస్ఇ

ప్రజాశక్తి - కడప

విద్యుత్ కార్యాలయానికి వచ్చిన ఫైళ్లను ఎప్పటికప్పుడూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని, విద్యుత్ బకాయిలపై దృష్టి సారించి వసూళ్లుచేయాలని విద్యుత్ ఎస్ఇ రమణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కడప విద్యుత్‌భవన్‌లోని తన ఛాంబర్‌లో వివిధ శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సక్రమంగా పనిచేయని వారిపై శాఖ పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని వివిధ రకాల రోజువారి పనుల పురోగతిపై పరిశీలించాలని తెలియజేశారు. విద్యుత్ సేవలకు సంబంధించి అనుమతులు యుద్ధ ప్రాతిపదికన జారీ అయ్యేవిధంగా పనులు చేపట్టాలని పేర్కొన్నారు. కార్యాలయంలో ఎవరి వద్దా ఫైళ్లు పెండింగులో ఉండకూడదని హెచ్చరించారు. ఈ-ఆఫీస్ పద్ధతి ద్వారా పనులు చేయాలని ఆదేశించారు. పని చేయని వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడంలో ఉపేక్షించ వద్దని అధికారులను ఆదేశించారు. సమావేశంలో పరిపాలన, అకౌంట్స్, టెక్నికల్ విభాగం వారు పాల్గొన్నారు.

సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతున్న విద్యుత్ ఎస్ఇ రమణ

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

రాహుల్ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

ప్రజాశక్తి - కడప

'ప్రస్తుతం దేశంలో విద్వేషాలు రెచ్చగొట్టే బజారులో ప్రేమను పంచే దుకాణాన్ని కాంగ్రెస్ పార్టీ ఓపెన్ చేయాలి' అనే రాహుల్ గాంధీ ఇచ్చిన సందేశాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ ముద్రించిన పోస్టర్లను శుక్రవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బొజ్జా తిరుమలేష్, సుశీల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ పాలనను తలపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపేందుకు ప్రజలకు అండగా మాట్లాడేందుకు యూత్ కాంగ్రెస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో నాయకత్వ కార్యక్రమంలో చేరమని పిలుపునిస్తుందన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షుడు వంశీ యాదవ్, నాయకులు చక్రి, రాజా రవి ప్రకాష్, వేలంగని బోస్కో, కరుణాకర్, శ్రీధర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నూతన పోలీస్ పరేడ్ గ్రౌండ్ గ్యాలరీ ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన వీక్షకుల గ్యాలరీని ఎస్‌పి అన్బురాజన్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్.పి (అడ్మిన్) తుషార్ డూడి ఐపిఎస్, ప్రొద్దుటూరు అదనపు ఎస్‌పి ప్రేర్ణాకుమార్ ఐపిఎస్, ఎఆర్ అదనపు ఎస్‌పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్యం పట్టని ప్రభుత్వం : టిడిపి

ప్రజాశక్తి-వేంపల్లె

ముత్తుకూరులో రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీటితో ప్రజలు రోగాల బారిన పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి మండల పరిశీలకులు రఘునాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ముత్తుకూరు గ్రామంలోని రోడ్లపైనే మురుగునీరు ప్రవహిస్తున్నా నివారణ చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. గ్రామంలోని ప్రతి వీధిలో మురుగు నీరు నిల్వలు అధికంగా ఉండడంతో దోమలు విపరీతంగా వృద్ధి చెందుతున్నాయని వాపోయారు. భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో గ్రామస్తులు సమస్యను తమ దృష్టికి తెచ్చారని తెలిపారు. ఇంటి నుంచి బయటికి పోవాలన్నా ప్రతి ఒక్కరూ మురుగునీటిలో నడవాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇంత ఘోరంగా గ్రామాలు ఉండడం బాధాకరమని అన్నారు. వైసిపి నాయకులకు, అధికారులకు తెలిసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయల ఖర్చు చేస్తున్నట్లు గొప్పలు చెప్పే నాయకులకు ముత్తుకూరు గ్రామంలోని రోడ్ల పరిస్థితి కనిపించలేదా అని వారు ప్రశ్నించారు. వెంటనే వైద్య ఆరోగ్య శాఖ అధికారులు జోక్యం చేసుకొని మురుగునీటిపై బ్లీచింగ్ పౌడర్ చల్లాలని కోరారు. వీరి వెంట ముత్తుకూరు మాజీ సర్పంచ్ పక్కిరారెడ్డి, గంగిరెడ్డి, గంగాధర్ రెడ్డి, జయరాం, లక్ష్మీనారాయణ, మహమ్మద్, మడక శ్రీనివాసులు, డక్కా రమేష్, వేమకుమార్ పాల్గొన్నారు

నిల్వ ఉన్న వర్షపు నీటిని చూపుతున్న స్థానికులు

సినిమా టికెట్ ధరలు తగ్గించాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

డిఆర్ఒకు వినతి పత్రం అందజేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

సినిమా వినోదం పై వ్యాపారం చేస్తున్న సినిమా థియేటర్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు యస్. షాకిర్, డి.ఎం. ఓబులేసు డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో డిఆర్ఒ గంగాధర్ గౌడ్‌ని కలిసి వినతపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినిమా హాల్స్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా కొత్త సినిమాలు విడుదల చేస్తున్న నేపథ్యంలో ఇష్టానుసారంగా టికెట్ ధరలు పెంచి వినోదాన్ని వ్యాపారంగా మారుస్తున్నారని మండిపడ్డారు. వాహనాల పార్కింగ్ ఫీజు వసూలు చేయకూడదని జీవోలు ఉన్న వాటిని తుంగలోకి తొక్కి వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. తినుబండారాల రేటు సామాన్యులు కొనే పరిస్థితి లేకుండా ఉన్నాయన్నారు. నగరంలో ఉన్న సినిమా హాల్స్‌అన్ని ఒకరు ఇద్దరి చేతుల్లో ఉండడం కారణంగా వాళ్ళు ఆడింది ఆట, పాడింది పాటగా వ్యవరిస్తున్నారని విమర్శించారు. స్పందించిన డిఆర్ఒ విచారణ చేపట్టి తగు చర్యలు చేసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు యూసఫ్ పాల్గొన్నారు.

తొలి మనో వైజ్ఞానిక రచయిత 'త్రిపురనేని'

ప్రజాశక్తి - కడప అర్బన్

తెలుగు నేలలో తొలి మనో వైజ్ఞానిక నవలా రచయిత త్రిపురనేని గోపీచంద్ అని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కులసచివులు ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాదరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం బహుముఖ ప్రతిభాశాలి త్రిపురనేని గోపీచంద్ 114వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి త్రిపురనేని రామస్వామి చౌదరి ప్రసిద్ధ హేతువాద రచయిత కావడం వల్ల, ఆ ప్రభావం ఆయనపై చాలా ఉందన్నారు. ఆయన తొలినాళ్ళలో మార్క్సిజాన్ని అధ్యయనం చేసి 'బీదవాళ్ళంతా ఒక్కటే, గోడమీద మూడోవాడు, పిరికివాడు' వంటి కథలతోపాటు 'మార్క్సిజం అంటే ఏమిటి?, పట్టాభి గారి సోషలిజం, సోషలిజం ఉద్యమ చరిత్ర' వంటి గ్రంథాలు రాశారన్నారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, మౌనిక, సిబ్బంది పి.చంద్రకిశోర్, హరికృష్ణ, పాఠకులు రంగ, రాజేశ్వర రెడ్డి, సాదక్ అలీ, రంతు, తహీద్, అనిల్ కుమార్, రమేష్, నాగరాజు పాల్గొన్నారు.

13న యువతకు పోటీలు

ప్రజాశక్తి - కడప

ప్రతి సంవత్సరమూ ఆనవాయితీగా నిర్వహించే జిల్లాస్థాయి యువజనోత్సవాలలో భాగంగా ఈనెల 13న జిల్లా యువతకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు స్టెప్ సిఇఒ సి. సాయి గ్రేస్ ఒక ప్రకటనలో తెలిపారు. 13న ఉదయం 9. 00 గంటలకు కడప నగరంలోని సైడ్ జోసెఫ్ జూనియర్ కళాశాలలో జానపద నృత్యం, జానపద గేయ, ఫొటో గ్రఫీ, పోస్టర్ మేకింగ్, స్టోరీ రైటింగ్ అంశాలలో యువతకు పోటీలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. 15 సంవత్సరాలు పూర్తయి 25 సంవత్సరాల వయ స్సు నిండిన యువత ఈ పోటీలలో పాల్గొనేందుకు అర్హులని పేర్కొ న్నారు. పూర్తి వివరాలకు 994929881, 9949537636లలో సంప్ర దించాలన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

కడప అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలు మండల స్థాయిలో డివిజనల్ స్థాయిలో విజేతలైన హైస్కూల్ విద్యార్థులకు బహుమతుల ప్రదానం శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ ఉమామహేశ్వర్‌రావు, డిప్యూటీ డిఇఒ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ హైస్కూల్ (మెయిన్) ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ వి. భాస్కర్, వైద్య శాఖా సిబ్బంది ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లాస్థాయి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు హాజరు కావాల్సి ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సూపర్‌వైజర్ పి. వి. ప్రసాద్, ప్రోగ్రాం అసిస్టెంట్ సాదిక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలు

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా పోటీల నిర్వహించనున్నట్లు ఎంఇఒ వెంకటసుబ్బయ్య, మండల స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ జిలానిబాషా ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. 2023- 24 క్రీడా సంవత్సరానికి సంబంధించిన స్కూల్ గేమ్స్ పోటీలు ఈనెల 11 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. ముందుగా మండల, తరువాత నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలుంటాయన్నారు. మొత్తం తొమ్మిది క్రీడ విభాగాలను మూడు వేదికలలో నిర్వహించనున్నారని పేర్కొన్నారు. కొత్తమాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్,షటిల్, యోగా పోటీలు నిర్వహిస్తారన్నారు. 12న ఒంటిమిట్ట హై స్కూల్‌లో వాలీబాల్, త్రో బాల్, కబడ్డీ, 13న మంటపంపల్లి హైస్కూల్‌లో ఖో ఖో, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు అందరూ పోటీలలో పాల్గొన్నారు.

బడి మాని భవిష్యత్తును నాశనం చేసుకోకండి'

ప్రజాశక్తి-కాశినాయన

పిల్లలు బడి మాని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోరాదని ఎంఇఒ ఒ. నిర్మల పేర్కొన్నారు. 'బడి బయట పిల్లలు,, బడిలో చేర్చండి' అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె మండల కేంద్రమైన నరసాపురంలోని ఎస్‌సి, బిసి కాలనీల్లో పర్యటించి బడి మానిన పిల్లలతో ఆమె మాట్లాడారు. బడి ఎందుకు మానేశారో అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న వారి తల్లిదండ్రులతో వాట్లాడి బడిలో చేర్పించే విధంగా వారిని చైతన్య పరిచారు. ఆమె వెంట నర్సాపురం జడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎం కొండిశెట్టి,. నరసాపురం సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ జెమ్మివుల్లా, సిఆర్‌పి ఖాజామొద్దీన్ పాల్గొన్నారు.

చంద్రబాబుకు నోటీసులు ఇవ్వడం అన్యాయం

ప్రజాశక్తి - కడప అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న మున్నూర్ అక్బర్

తప్పుడు కేసులలో ఎలాగైనా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును జైలుకు పంపాలని ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తుంటే మరో పక్క కేంద్రం పరోక్షంగా సహకరిస్తుందని ఇది ప్రజా స్వామ్యంలో చాలా అన్యాయమని అని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ విమర్శించారు. శుక్రవారం పాత బస్టాండ్ సమీపంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో, కేంద్రంలో ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి బలమైన సీనియర్ ప్రతిపక్ష నాయకులను అణచివేసే కుట్రలు పన్నుతున్నారని వాపోయారు. అలాంటి పార్టీలను, ప్రభుత్వాలను శాశ్వతంగా ప్రజలు ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు చేసిన సంక్షేమం చూసి రాష్ట్రానికి మంచి చేసే విషయంలో పోటీపడాలే తప్ప ఆయన్ను జైలుకు పంపడంలో వైసిపి, బీజేపీ పోటీ పడడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమని వాపోయారు. సమావేశంలో మైనారిటీ నాయకులు రాజంపేట సలాం, రూపన గుడి హుస్సేన్, జి.ఖాదర్ సాహెబ్, ప్రొద్దుటూరు నజీర్ పాల్గొన్నారు.

ప్రథమ చికిత్స ఎంతో శ్రేయస్కరం

ప్రజాశక్తి - కడప

వైద్యులు అందుబాటులో లేని సమయంలో ఆరోగ్యపరంగా ప్రథమ చికిత్స చేసుకోవడం ఎంతో శ్రేయస్కరమని డిపిఎం భాస్కర్ అన్నారు. జిల్లా యువజన సర్వీసుల శాఖ (స్టెప్) ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం పురస్కరించుకొని కడప నగరంలోని మున్సిపల్ హైస్కూల్ మెయిన్‌లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఎం మాట్లాడుతూ ప్రథమ చికిత్స అనేది నిష్ణాతులైన, నిపుణులైన వైద్యులు అందుబాటులో లేని సమయంలో నిర్వహిస్తారని చెప్పారు. కాలిన దెబ్బలు, అనారోగ్యం, నీట మునగటం, అనుకోకుండా సంభవించే ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయురాలు నాగ మని, స్టెప్ మేనేజర్ వి.వి. సుబ్బరాయుడు, సిబ్బంది జి.వి. సుబ్బారావు, టి. నాగయ్య, వి.వి. నారాయణ, జి. నాగ శ్రీను పాల్గొన్నారు.

కనుల పండువగా మరియమ్మ ఉత్సవాలు

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రపంచవ్యాప్తంగా మరియ తల్లి జయంతి ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని కడప అపోస్తులికా పాలన అధికారి మోస్ట్ రెవ డాక్టర్ బిషప్ గాలి బాలి అన్నారు. శుక్రవారం ఆరోగ్యమాత ఉత్సవాల సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆయన మరియ జయంతి వేడుకల ప్రత్యేక దివ్యబలి పూజను జిల్లాలోని గురువులతో కలిసి సమర్పించారు. కార్యక్రమంలో మేత్రాసన కోశాధికారి ఫాదర్ పెండ్లికట్ల దేవదాస్, మల్టీ పర్పస్ సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ ఫాదర్ బాలరాజు, పుణ్యక్షేత్ర సహాయ డైరెక్టర్ ఫాదర్ విల్సన్, ప్రొద్దుటూరు డీన్ గురువులు విజయబాబు, జిల్లా నుంచి వివిధ సంస్థల గురువులు, శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్ తిరుణాల కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

11 నుంచి తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్సులో ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ విద్యార్థుల అకడమిక్ సెషన్‌లు ఈ నెల 11 నుంచే ప్రారంభమవుతాయని యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఈ.సీ.సురేంద్రనాథ్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అకడమిక్ టైమింగ్స్ ప్రకారం 11న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావాలని పేర్కొన్నారు.

సంప్రదాయక ఆధునికులు వానవిల్లు రవి

ప్రజాశక్తి- కడప అర్బన్

సంప్రదాయ కవిత్వంలోని మేలిమిని స్వీకరించి ఆధునిక మానవ జీవితానికి అవసరమైన సందేశాన్ని అందించిన సాంప్రదాయక ఆధునికులు వానవిల్లు కె.రవి అని యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు ఎన్. ఈశ్వర రెడ్డి అన్నారు. 'వానవిల్లు కె.రవి రచనల్లో న్యాయ, కవిత్వ విలువలు ' అనే అంశంపై ఉత్తర ప్రదేశ్ లక్నోలోని అమిటీ విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ సదస్సు ప్రారంభ సమావేశానికి అధ్యక్షత వహించిన మాట్లాడారు. రవి కవిత్వంలో ప్రాంతీయ అస్తిత్వం, దేశభక్తి, విశ్వ మానవ కల్యాణం అనే గుణాలు మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. న్యాయవాదిగా తనకు లభించిన అనుభవాన్ని రచనల్లోకి తెచ్చారన్నారు. కార్యక్రమంలో అమిటీ విశ్వవిద్యాలయ ప్రో ఛాన్సలర్ డాక్టర్ అనిల్ కుమార్, రాజస్తాన్ సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు లక్ష్మి అయ్యర్, అలహాబాద్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి కవల్ జీత్ సింగ్ రాఖ , అజ్మీర్ డిఎవి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్‌లక్ష్మీ కాంత్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కడప

సబ్ స్టేషన్లు, లైన్ల నిర్వహణ కారణంగా రిమ్స్ (జిజిహెచ్) ఆసుపత్రికి ఈనెల 9న ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏపీ ఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకోగలరని ఆసుపత్రి పరిపాలనా యంత్రాంగానికి మనవి చేశారు.

శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కడప అర్బన్

తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ద్వారక నగర్ లోని ఆయన నివాసంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. నాయకులు, కార్యకర్తలు, యువసేన యువత పెద్ద ఎత్తున ఆయనకు దుశ్యాలువాలు కప్పి పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అక్కడే ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆ పార్టీ కార్యకర్తలు రక్తదానం చేశారు. శ్రీనివాసరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ యువత పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నగరంలోని పలు కార్యక్రమాల్లో శ్రీనివాసరెడ్డి పాలుపంచుకున్నారు.

గిరిజనులకు అందని సంక్షేమం

ప్రజాశక్తి - కడప అర్బన్

సిఎం జగన్ మోహన్‌రెడ్డి పాలనలో గిరిజనులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని టిడిపి ఎస్‌టి సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి రవి నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్‌టి సబ్‌ప్లాన్, కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యం చేశారని తెలిపారు. పేరుకు గిజినులకు పదవులు ఇచ్చి వారి గొంతు నొక్కుతున్నారని పేర్కొన్నారు. జగన్ పాలనలో గిరిజనులపై దాడులు ఎక్కువయ్యాయని తెలిపారు. బ్యాక్‌లాగ్ పోస్టులు ఇవ్వలేదని పేర్కొన్నారు. గిరిజనులకు సంబంధించిన 16 పథకాలను రద్దు చేశారని తెలిపారు. అవినీతి బయటపెట్టిన దారు నాయక్‌ను వైసిపి పేటిఎం బ్యాచ్ వ్యక్తిగతంగా విమర్శించడం దుర్మార్గమని పేర్కొన్నారు. చిత్తశుద్ధి ఉంటే గిరిజనుల సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు.

ఎస్‌పి అన్బురాజన్‌కు సన్మానం

ప్రజాశక్తి - కడప

జిల్లా ఎస్‌పిగా పనిచేసి అనంతపురం జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా అన్బురాజన్‌ను జిల్లా ఎస్‌పి కార్యాలయంలో శుక్రవారం వైసిపి జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ సురేష్ బాబు, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాధరెడ్డి ఉద్యాన శాఖ చైర్మన్ సాంబటూరు ప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేసి వీడ్కోలు పలికారు. వీరితోపాటు వైసిపి నాయకులు మల్లికార్జున, కిరణ్, కోలా కొండయ్య ఉన్నారు.

ఎస్‌పిని సన్మానిస్తున్న మేయర్, జడ్‌పి చైర్మన్



శ్రీనివాసరెడ్డి దంపతులను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ఘనంగా శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - ఖాజీపేట

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్యం గారి శ్రీనివాసరెడ్డికి శుక్రవారం టిడిపి మండల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం శ్రీనివాసరెడ్డిని, ఆయన సతీమణి మాధవిని పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో టిడిపి రాష్ట్ర సీనియర్ నాయకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, కెసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి నెట్టెపల్లి మల్లికార్జునయాదవ్, మండల సీనియర్ నాయకులు ముడమాల పోల్ రెడ్డి, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది రామిశెట్టి శ్రీనివాసులు, మండల సీనియర్ నాయకులు మల్లె ఓబయ్య యాదవ్, ఆదిబోయిన గురువయ్య యాదవ్, మల్లె బాలక్రిష్ణ ఉన్నారు.

దోమల వ్యాప్తిని నివారించాలి

ఖాజీపేట : దోమల ద్వారానే వ్యాధులు వస్తాయని, వాటి నిర్మూలనకు ప్రజలందరూ ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి మనోరమ, జిల్లా ఎపి డమాలజిస్ట్ ఖాజామోహిద్దీన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బి.కొత్తపల్లి ఆరోగ్య కేంద్రంలోని కొత్తపేటను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని వీధులలో కొన్ని చోట్ల ఎరువు దిబ్బలు ఉన్నట్లు తెలిపారు. గ్రామంలో జ్వరాలు ఉన్నవారికి రక్తపు నమూనాలు తీసి ర్యాపిడ్ మెడికల్ కిట్లతో పరీక్షించారు. ఇంకా కొన్ని రక్తం నమూనాలు తీసి ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపి పరీక్షలు చేసి ఏ రకమైన జబ్బు ఉన్నా వెంటనే చికిత్స ప్రారంభించాలని సిబ్బందికి తెలియజేశారు. గ్రామంలో లార్వాలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామని, ఎవరికి వారు వారి ఇళ్లలో వారానికి ఒకసారి అన్ని సామానులు, వస్తువులు శుభ్రం చేసుకోవాలని వారు తెలిపారు. ప్రతి శుక్రవారము డ్రై డే పాటించాలని ప్రజలకు సూచించారు. దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు వస్తాయని వారు తెలియజేశారు. ఎవరికైనా జ్వరాలు ఉన్నట్లయితే వెంటనే డాక్టర్ వైఎస్ ఆర్ హెల్త్ క్లినిక్‌లో చికిత్స పొందాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మానేసాగరు రామయ్య, బి.నాగభూషణం, సూపర్ వైజర్ శోభన్ బాబు, ల్యాబ్ టెక్నీషియన్ దుర్గా ప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పి శిరీష, ఎఎన్‌ఎంలు ఇంద్రా మణి, మెహరున్నీసా, ఆశా కార్యకర్తలు కళావతమ్మ, సచివాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

మెగా జాబ్‌మేళా విజయవంతం

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : సిఎంఎస్‌ఎన్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్‌ఆర్‌ఐటి ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా విజయవంతమైందని టిడిపి నాయకులు సి.ఎం. సురేష్ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఊహించిన దానికన్నా ఎక్కువ మంది నిరుద్యోగులు జాబ్ మేళాలో పాల్గొన్నారని చెప్పారు. 72 కంపెనీలు పాల్గొని 500 మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని చెప్పారు. నిరుద్యోగ సమస్యను సమూలంగా నిర్మూలించి నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే తమ ట్రస్ట్ లక్ష్యం అని, ఇందుకు సహకరించిన ఎస్‌ఆర్‌ఐటి యాజమాన్యానికి బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వీరశ్యాక్ రెడ్డి, వీర కుమార్ రెడ్డి ప్రిన్సిపల్ పాండురంగన్ రవి, అధ్యాపక బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వి.ఎస్. ముక్తియార్, నల్లబోతుల నాగరాజు, ఖలీల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి

ప్రజాశక్తి- ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2022 -23 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతిలో మెదటి ఐదు స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు శుక్రవారం నగదు బహుమతులు అందించారు. పదవ తరగతిలో పాఠశాలలో 572 మార్కులతో యశ్వంత్ అనే విద్యార్థి మెదటి స్థానం దక్కించుకోగా అతనికి పాఠశాల పూర్వ విద్యార్థి, సాక్షి ఫైనాన్స్ ఎండి అయిన ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి రూ. 10116 నగదు బహుమతిని అందించారు. కొండిరెడ్డి వాసుదేవ రెడ్డి మెదటి ఐదు స్థానాల్లో మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1116 నగదు బహుమతిని అందించారు. బహుమతిని అందించిన దాతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులురెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-కొండాపురం

విద్యుత్ శాఖలోని 33/11కెవి సబ్ స్టేషన్‌లో సాధారణ మరమ్మత్తుల్లో భాగంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మండలంలోని కొండాపురం, పొట్టిపాడు, బూరుగుపల్లి, టి.కోడూరు సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత వేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారి ఓబులేసు ఒక ప్రకటనలో తెలిపారు. పారిశ్రామిక వేత్తలు, రైతులు, వ్యాపారులు ఈ విషయాన్ని గమనించి సకమరించాలన్నారు. **ప్రొద్దుటూరు:** ప్రొద్దుటూరు నియోజకవర్గంలో శనివారం విద్యుత్ సరఫరాలో లోపం ఉంటుందని విద్యుత్‌శాఖ ఇఇ శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ పనులను నిర్వహిస్తున్నందున అంతరాయం అనివార్యమైందన్నారు. ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపేస్తున్నామన్నారు. వినియోగదారులు ఈవిషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

క్రైం కార్నర్

తల్లీకూతుళ్ల ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-పెద్దముడియం

మండల పరిధిలోని కొండపాపాయపల్లికి చెందిన రామసుబ్బమ్మ , తన కుమార్తె సందారాణి విషం తాని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. స్థానికుల కథనం మేరకు.. రామసుబ్బమ్మ భర రంగారెడ్డి స్థానికంగా కొంత మంది వద్ద సుమారు రూ. 30 లక్షల వరకు అప్పు చేశాడు. కొద్ది రోజుల కిందట వారికి కోర్టు ద్వారా ఐపి నోటీలు వచ్చాయి. మరి కొందరు రంగారెడ్డిని నిలదీశారు. అప్పులు తీర్చాలని ఒత్తిడి తెచ్చారు. అవమానం భరించలేని రామ సుబ్బమ్మ, ఆమె కుమార్తె ఇద్దరు శుక్రవారం విషం తాగి ఆత్మహత్యకు యత్నించారు. గమనించిన భర్త, బంధువులు హుటా హుటినా వారిని జమ్మల మడుగు ప్రభు త్వాస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అధిక అప్పులే కారణం అని స్థానికులు తెలిపారు.

చికిత్స పొందుతున్న తల్లీకూతుళ్లు

పాస్‌పోర్ట్ పోయినది

నా పేరు తల్లం భవాని చంద్ర, అలియాస్ (భవాని దేవి కొరిపోలు) నేను మా ఊరు పులివెందుల నుండి కడపకు వస్తుండగా మార్గమధ్యలో నాపాస్ పోర్ట్ పోయినది.నా పాస్‌పోర్ట్ నెం. **H3205357**, హెచ్.వై.డి.ఏ నెంబర్ 35076 609 ఈ నెంబరు గల పాస్ పోర్ట్ దొరికినచో ఈ క్రింద తెలిపిన అడ్రస్‌కు చేర్చగలరు.

తల్లం భవాని చంద్ర W/o తల్లం చంద్రమౌళి
D.no.1-4-141, opp S.S.V.E.M SCHOOL, నగిరిగుట్ట, పులివెందుల, వైయస్సార్ కడప జిల్లా.
సెల్ - 9440772123,7075373888.

పాస్‌పోర్ట్ పోయినది

నా పేరు తల్లం చంద్రమౌళి నేను మా ఊరు పులివెందుల నుండి కడపకు వస్తుండగా మార్గ మధ్యలో నా పాస్ పోర్ట్ పోయినది. నా పాస్ పోర్ట్ నెం .**H3205358**, హెచ్, వై,డిఏ నెంబర్ 35076709 ఈ నెంబరు గల పాస్ పోర్ట్ దొరికిన చో ఈ క్రింద తెలిపిన అడ్రస్‌కు చేర్చగలరు.

తల్లం చంద్రమౌళి S/o తల్లం ముని రాములు
D.no.1-4-141, opp S.S.V.E.M SCHOOL, నగిరిగుట్ట, పులివెందుల, వైయస్సార్ కడప జిల్లా.
సెల్ - 9440772123, 7075373888.

టిడిపి కార్యకర్త దారుణ హత్య

వేటకొడవళ్లతో దాడి
రాజకీయ హత్యే : మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి

లింగాల : మండల పరిధిలోని అంబకపల్లిలో శుక్రవారం టిడిపి కార్యకర్త నాగరాజు (39) దారుణ హత్యకు గురయ్యాడు. అతన్ని వేటకొడవళ్లతో దాడి చేసి అతి కిరాతకంగా నరికి చంపేశారు. ఎస్ఐ రవికుమార్ కథనం మేరకు...అంబకంపల్లికి చెందిన చింతకాయ మంద నాగరాజు అనే వ్యక్తి తన పొలంలో పనులు చేసుకుంటుండగా తొమ్మిది మంది వచ్చి వేట కొడవలితో అతి కిరాతకంగా దారుణంగా నరికేశారు. తలపై దాదాపు తొమ్మిది చోట్ల నరకడంతో అక్కడికక్కడే మతి చెందాడు. ఈ హత్య రాజకీయంగా జరిగిందా లేదా వ్యక్తిగత కక్షలో జరిగిందా విచారిస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల ఏరియా ఆసుపత్రికి తరలించారు. నాగరాజు తండ్రి సూర్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామంలో ఎలాంటి ఘర్షణ వాతావరణం చోటు చేసుకోకుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ చెప్పారు. ఈ సంఘటనపై పులివెందుల టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి మాట్లాడుతూ ఇది కచ్చితంగా రాజకీయ కక్షతోనే నాగరాజును వైసిపి నాయకులే అతి కిరాతంగా చంపారని చెప్పారు. చంద్రబాబు నాయుడు పులివెందుల నుంచి అంబకపల్లి గ్రామ మీదుగా వెళతుండగా నాగరాజు, మరికొందరు ఆయనకు స్వాగతం పలుకుతూ టపాసులు పేల్చారు. అప్పటి నుంచి గ్రామంలోని వైసిపి నాయకులు నాగరాజుపై దాడి చేయడానికి అవకాశం కోసం ఎదురు చూస్తున్నారని, ఎట్టకేలకు శుక్రవారం పొలం వద్ద ఒక్కడే పనిచేస్తుండగా కాపుగాసి హతమార్చారని పేరుబ్కన్నారు. గ్రామానికి చెందిన తొమ్మిది మంది వైసిపి నాయకులే ఉన్నారని పేర్కొన్నారు. కాగా పోలీసులు ఈ హత్యపై నోరుమెదపడం లేదు. విచారణ చేస్తున్నామని పేర్కొంటున్నారు.

నాగరాజు (ఫైల్‌ఫొటో)

టమోటా తోటలో పడి ఉన్న నాగరాజు మృతదేహం

చంద్రబాబే భవిష్యత్తుకు గ్యారెంటీ : భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

టిడిపి అధినేత చంద్రబాబే ప్రజల భవిష్యత్‌కు గ్యారెంటీ అని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఇల్లూరులో ' భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్నినిర్వహించారు. మొదటగా గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో పథకాల వివరాలను పొందుపరిచిన కరపత్రాన్ని అందించారు. ప్రతి అంశాన్ని ప్రజలకు వివరించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అవలంభిస్తున్న అరాచక పద్ధతులను, అవినీతి పరిపాలనను, దోపిడీకి తెర లేపి రాష్ట్రాన్ని కొల్లగొడుతున్న రీతిని క్లుప్తంగా వివరించి మరోసారి వైసిపి అధికారంలోకి తెస్తే నష్టాలను, కష్టాలను కొని తెచ్చుకున్నవారవుతారన్నారు. రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకుంటే మన భవిష్యత్తుకు వందకు వందశాతం చంద్ర బాబు ష్యూరిటీగా నిలుస్తారని, రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండలం టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల జయరామి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మండలం తెలుగుదేశం పార్టీ బాధ్యులు మోహన్ రెడ్డి, బంగారు మునిరెడ్డి, నారాయణరెడ్డి, వై.రామచంద్ర రెడ్డి, ఎల్ కొండారెడ్డి, వెంకట్‌రెడ్డి, బాలాజీ, చంద్రఓబుల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సంతోష్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,రామనాథ్ రెడ్డి, హరి కిషోర్,నరసింహారెడ్డి, సాంబశివుడు, అరుణమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్):** బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని శుక్రవారం ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీ, అమీర్ నగర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలు తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం ద్వారా ఇంటింటికి ఉచితంగా నాలుగు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతన్నలకు ప్రతియేటా రూ.20 వేల ఆర్థిక సహాయం తదితర పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందో అంకెలతో సహా వివరించారు. రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డిని ఇంటికి పంపాలంటే రాబోయే ఎన్నికల్లో టిడిపికి మద్దతు ఇవ్వాలని ప్రజలందరినీ కోరారు. అనంతరం స్థానికుల నుంచి వివరాలు సేకరిస్తూ భవిష్యత్తుకు గ్యారంటీ పత్రాలను పూర్తి చేసి వారికి అందజేశారు. కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్, గోదిన రాఘవేంద్ర, మల్లికార్జున, వెంకటసుబ్బమ్మ, అశోక్, భరత్, శివ, ఖాజా, సుధాకర్, సురేంద్ర, శ్రీకాంత్ నాగ సుబ్బరాయుడు, మధుబాబు , బాతుల సుబ్బరాయుడు, మెరువా మూర్తి, పెన్నా నగర్ మజీద్, గంగాధర్, కొత్తపేట కృష్ణారెడ్డి,38 వార్డ్ ఇట్టే సునీల్ కుమార్, నరసింహ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులు పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను తప్పని సరిగా ఈక్రాఫ్ చేయించాలని రైతు శిక్షణ కేంద్రం ఎడిఎ వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ముద్దనూరు– 2, నల్లబల్లె రెవెన్యూ గ్రామాల్లో నిర్వహిస్తున్న పంట నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డితో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ పంట నమోదు చేసుకోవడం ద్వారా రైతు అన్ని ప్రభుత్వ పథకాలను పొందవచ్చు అన్నారు. పంట నమోదు కాకపోతే ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ఏ పథకం వర్తించదని తెలిపారు. మండలంలో ఇప్పటి వరకు 5,430 ఎకరాల్లో పంట నమోదు చేసినట్లు తెలిపారు. 40 రకాల పంటల యాప్‌లో నమోదు చేశామన్నారు. పంట నమోదును నిష్పక్షపాతంగా, పారదర్శకంగా చేయాలని సిబ్బందికి సూచించారు. **సింహాద్రిపురం :** మండలంలో పంట సాగు చేసిన ప్రతి రైతూ ఈ క్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శివ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని లోమడ గ్రామంలో సాగు చేసిన అరటి, వేరుశనగ, పత్తి ఇతర పంటలను పంట నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతూ పంట నమోదు సమయంలో క్షేత్ర స్థాయిలో వ్యవసాయ, రెవెన్యూ సిబ్బందికి సహకరించాలని కోరారు. మండలంలో ఇప్పటి వరకు 15 591ఎకరాలు నమోదు చేశామని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఏదైనా పరిహారం అందాలంటే పంట నమోదు తప్పనిసరిగా ప్రతి రైతు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **కొండాపురం :** పంట నమోదు తప్పనిసరి అని ముద్దనూరు మండల సహాయ వ్యవసాయ సంచాలకులు వి వెంకటసుబ్బయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని ఆర్‌బికె–2లో మండల వ్యవసాయ అధికారి ఎ.వి.రామాంజుల రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వ్యవసా సంచాలకులు మాట్లాడుతూ వ్యవసాయ సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి ఈ క్రాఫ్ చేయించాలన్నారు. మండలంలోని అన్ని ఆర్‌బికెలలో డిఎపి 28:28:0, 14:35:14 ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో అన్ని ఆర్‌బికె సెంటర్లలోని సిబ్బంది పాల్గొన్నారు.

మెనూ పాటించకపోవడం దారుణం

జమ్మలమడుగు : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ కళాశాల బాలికల సాంఘిక సంక్షేమ వసతి(ఎస్సీ) గృహంలో సరైన భోజన మెనూ పాటించలేదని విద్యార్థినీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, తప్పని సరిగా మెనూ పాటించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎ. వినయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఓ ప్రయివేట్ కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోజూ ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయలేదని ఒకరోజు పులిహోరా, మరొకరోజు పులగం, చట్నీ ఇలా రోజుమార్చి ఇవే పెడుతున్నారని మెనూను పాటించడం లేదని వాపోయారు. గుడ్లు కూడా ఇవ్వలేదని, భోజనాలు కూడా సరిగ్గా వండడం లేదని, ఇలాంటి భోజనాలు తిని గత వారంలో ఒక విద్యార్థిని అనారోగ్యానికి గురైందని చెప్పారు. రానున్న వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువ ఉండడం, ఇక్కడికి చిన్న చిన్న పాములు సైతం రావడం జరుగుతుందని తెలిపారు. హాస్టల్లో సరైన వసతి లేదని విద్యార్థినులు వాపోతున్నారని చెప్పారు. భోజనం సక్రమంగా లేకపోవడంతో ఇంటికి వెళున్నారని పేర్కొన్నారు. తక్షణమే విద్యార్థినిలకు సరైన మెనూ ప్రకారం భోజన వసతిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని తెలిపారు. కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగేంద్ర ,రఘురాముడు, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

గాయాలవుతున్నా పట్టించుకోరా : సిపిఎం

ప్రొద్దుటూరు : రోడ్డుమీద గుంతలు ఏర్పడి వాహనదారులు, పాదచారులు కింద పడి దెబ్బలు తగిలించుకుంటున్నా ఆర్అండ్‌బి అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం అని సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ ఎదుట తారు రోడ్డుపై పెద్దగుంత ఏర్పడి దాదాపు రెండు నెలలవుతోందన్నారు. అయినా అధికారులు ఏమాత్రం పట్టించుకోవట్లేదని వాపోయారు. ఆ గుంతలో నీళ్ల నిలబడి కనిపించకపోవడంతో ఇరువురు మహిళలు స్కూటీపై వెళ్తూ కింద పడి గాయాలపాలయ్యారని అన్నారు. తర్వాత అక్కడ ఇనుప బారికేడ్లను ఏర్పాటు చేశారన్నారు. అధికారులకు జీతాలు, పర్సంటేజిలపై ఉన్న శ్రద్ధ విధినిర్వహణలో లేకపోవడం శోచనీయం అన్నారు. ఇప్పటికైనా అదికారులు స్పందిచాలన్నారు. సమావేశంలో నాయకులు శేఖర్, లక్ష్మిదేవి ,శీను పాల్గొన్నారు.

తండ్రీకొడుకులకు పదవీ వ్యామోహం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు

తండ్రీ కొడుకులు చంద్రబాబునాయుడు, లోకేష్ పదవీ వ్యామోహంతో పిచ్చిపట్టి రాష్ట్రమంతా తిరుగుతున్నారని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి విమర్శించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ గతంలో పాదయాత్ర చేసే సమయంలో ప్రజాసమస్యలు ప్రస్తావిస్తూ వాటిని పరిష్కరిస్తానని ప్రజలకు భరోసా కల్పించారని గుర్తుచేశారు. అబ్బాకొడుకుల పాదయాత్రలో జగన్‌ను తిట్టడం ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలపై దుమ్మెత్తిపోయడం, ప్రజలని రెచ్చగొట్టడం మినహా వీరేమి మాట్లాడడం లేదన్నారు. ప్రజల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టించి శాంతి భద్రతల సమస్యను రేకెత్తించే విధంగా వ్యవహరిస్తున్నారన్నారని వాపో యారు. పుంగనూరు, భీమవరంలో రక్తగాయాలైనప్పటికీ సంయమనంతో వ్యవహరిస్తున్న పోలీసులకు చేతులెత్తి మొక్కాలన్నారు. 2014–19 కాలంలో బరితెగించి అవినీతికి పాల్పడి ఇప్పుడు నంగనాచిలా బాబు మాట్లాడుతున్నారని విమర్శి ంచారు. బాబు జీవితకాల మంతా తప్పులు చేయడం, అవినీతికి పాల్పడడం వాటిని కప్పిపుచ్చుకోవడానికి గట్టిగా వాదించడం కోర్టులో కేసులకు స్టేలు తెచ్చుకోవడమే పరి పాటిగా మారిందని వాపోయారు. బాబు రాజకీయ జీవితం ముగిసిపోయిందని పశ్చాత్తాప అనుభవమే మిగిలిందని విమర్శించారు.

ప్రతి మహిళా లక్షాధికారి కావాలి

పులివెందుల రూరల్ : ప్రతి మహిళా లక్షాధికారి కావాలని మెప్మా సంచాలకులు వై. సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపాల్టీలోని మెప్మా భవనంలో మెప్మా వ్యవసాయ సంచాయలకులు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల ద్వారా మహిళా సంఘాలకు సంబంధించి సున్నా వడ్డీ, అమ్మఒడి, చేయూత, చిరు వ్యాపారులకు జగనన్న తోడు, పిఎం స్వధి ఇలా ఎన్నో పథకాలు మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం అమ లవుతున్నాయని చెప్పారు. జగనన్న మహిళా మార్ట్ పులివెందులలో మొద టగా ప్రారంభించారని చెప్పారు. మార్ట్ ఉద్దేశం ప్రతి మహిళా తమ సొంత కాలపై నిలబడి ఆర్థికంగా ఎదగాలన్నదే అన్నారు. కార్యక్ర మంలో మెప్మా అధికారి గంగులయ్య, సిఇఒలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE, KADAPA.
I.A.No. 121/2020
O.S.No. 616/17

The Kadapa Dist., N.G.O.'s Co-Op.House Building Society Ltd., Kadapa, Reptd., by Its President. **...Petitioner/Plaintiff**

Vs

M.Brahmananda Reddy and Others.
D-5. Narasapuram Narayana, S/o Subbaramaiah, Door No.6/432-1, Sankarapuram, Chinnachow, Kadapa City & Dt.
D-6. Siddamsetti Subramanyam, S/o Subbarayudu, D.No.7/74, Chemmumiyapeta, Kadapa City & Dt.
...Respondents/Proposed R5&6 and D-5&D-6.
//By Order of the Court//

వాది సొసైటీ వారు ప్లాటు నెం.4360 పైన జరిగిన రిజిష్టరు డాక్యుమెంటు నం.9230/2007ను రద్దు పరచవలసినదిగా వేసిన పై కేసులో తదుపరి గుర్తించిన రిజిష్టరు అమ్మకపు దస్తావేజులు 1) 351/2010, 2) 3119/2012లను కూడా రద్దు పరచవలసినదిగా కోరిన I.A.No.159/20 ను తేదీ.06.03.2023న అనుమతించి ఉన్నారు. సదరు రెండు డాక్యుమెంట్లు ద్వారా కొనుగోలు చేసిన మమ్ములను పై కేసులో ప్రతివాదులుగా చేర్చవలసినదిగా కోరిన I.A. No.121/20ను మీరు 5వ మరియు 6వ ప్రతివాదులుగా హాజరు అగుటకు గాను వాయిదా తేదీ.29.09.2023న ఉన్నది. సదరు తేదీన పై కోర్టులో మీరు ఖుద్దున గాని, వకీలు ద్వారా కాని ఉ॥10.30గం॥లకు హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకోవలసినది. లేనంతట మీ పరోక్షమున తీర్మాణించబడునని తెలియజేయడమైనది.

ఎన్.రవీంద్రనాథ రెడ్డి
వాదిపరం న్యాయవాది, కడప.

IN THE COURT OF THE HON'BLE FAMILY JUDGE : NELLORE
F.C.O.P.No. 145 / 2023

Poojala Rajeswari @ Rajeswaramma, - Petitioner
Vs
Poojala Sivanjaneyulu - Respondent

Notice to Respondent

Poojala Sivanjaneyulu,
S/o **Sankaraiah,** C/o Rajeswari,
Saris business, Resident of
Chintarampalli Village,
Vampalli Taluk, Kadapa District.

పై నెంబరున పిటిషనరు మీ నుండి విడాకులు కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే05-10-2023**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి. గోవిందు, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.

ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, నాయకులు

ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణంలో నూతనంగా నిర్మించిన నగర పంచాయతీ కార్యాలయం, అర్బన్ హెల్త్ సెంటర్, పశు వైద్యశాలలను కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. నూతన మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన కీ.శే.ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్‌పి చైర్మన్ అమర్‌నాథరెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు, కడప మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, మండల జడ్‌పిటిసి బాలయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరి

దువ్వూరు : గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం తప్పనిసరి అని అంగన్వాడీ సూపర్‌వైజర్ వరలక్ష్మి పేర్కొన్నారు. మండల పరిధిలోని మన్యంపల్లెలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పోషణ్‌మా కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరమూ సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు నిర్వహిస్తున్నామని చెప్పారు. పోషణ్ అభియాన్ ద్వారా గర్భి ణులు, బాలింతలు పోషక విలువలు సరైన మోతాదులో అందజేస్తామని పేర్కొన్నారు.

64 పశువులకు చికిత్సలు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని ఓబులాపురంలో శుక్రవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పసు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మూల వెంకటలక్ష్మి ప్రారంభించారు. పశు వైద్య సహాయ సంచాలకులు గురువిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పశువులకు పలు రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం తరపున పశువుల దానా అందిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో 22 దూడలకు నట్టల నివారణ మందులు, 8 పశువులకు చూడి పరీక్షలు, 6 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, 28 పశువులకు సాధారణ చికిత్సలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో వనిపెంట పశువైద్యాధికారి సుధాకర్, మిట్టమానపల్లె ఎహెచ్ఎ మహబూబ్ హుస్సేన్, యశోద సిబ్బంది చిన్న సుబ్బరాయుడు, గ్రామ రైతులు రాజగోపాల్ రెడ్డి, రామచంద్రారెడ్డి ,బాల నరసింహారెడ్డి పాల్గొన్నారు.

రైతుకు మందులు అందజేస్తున్న గురివిరెడ్డి

అల్లర్లు సృష్టించడం దారుణం

చాపాడు : పశ్చిమగోదావరి జిల్లాలో నారా లోకేష్ యువగళం పాదయాత్రలో వైసిపి కార్యకర్తలు భయానక వాతావరణం కల్పించి బజార్ రౌడీల్లా ప్రవర్తించి టిడిపి నాయకులను భయభ్రాంతులను గురిచేసి అల్లర్లు సృష్టించడం దారుణమని తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్ పేర్కొన్నారు. మైదుకూరు మండలం పెద్దశెట్టిపల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పాదయాత్రతో ప్రజాబలం పెరుగుతుండడం, యువ గళం జనగళంగా, ప్రభంజనంగా మారడంతో దిక్కుతోచక అక్రమ కేసులతో, పోలీసులను అడ్డుపెట్టుకొని అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబుకు ఏమైనా జరిగితే ఏపీ అగ్నిగుండంగా మారుతుందని, ఇందుకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని పేర్కొన్నారు.

నేడు కేతవరంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

చాపాడు : మండల పరిధిలోని కేతవరంలో శనివారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల శాఖ అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే టిడిపి ఇన్‌ఛార్జి దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

విద్యుత్ బిల్లులు ముట్టుకుంటే షాక్ : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి పాలనలో కరెంటు తీగ అవసరం లేకుండానే విద్యుత్ బిల్లులు ముట్టుకుంటే షాక్ కొడుతోందని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి కోతల, కూతల, వాతల ప్రభుత్వం అన్నారు. జగన్ రెడ్డి తన పేరును బాదుడు రెడ్డిగా పేరు మార్చుకొంటే మంచిదని ఎద్దేవా చేశారు. వైసిపి అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని ఇంకా తగ్గి స్తామని ఎన్నికలకు ముం దు జగన్ ఊరు వాడలో దండోరా వేశారని చెప్పా రు. అధికారంలోకి వచ్చాక పెంచుడే పెంచుడు అన్న రీతిలో విద్యుత్ బిల్లులు పెంచారని వాపోయారు. నాలుగేళ్లలో 8 సార్లు కరెంటు ఛార్జీలు పెంచినట్లు చెప్పారు. అదనపు భారం రూ. 50 వేల కోట్లు వేశారని తెలిపారు.

IN THE COURT OF THE HONORABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : BADVEL
I.A.No. 1088/2023
O.S.No. /2023

Between:
Lomati Venkata Pavan Kumar Reddy, S/o.L.V.Subba Reddy, aged:31 Years, Hindu, Pvt.Employee, Residence Door No.10-1-256, Mydukur Road, Badvel Town & Mandal, YSR Kadapa District, A.P. **...Petitioner/Plaintiff**

And

Turpunati Sudharshanam, S/o.T.Subba Rao, Aged:59 years, Hindu, Government Teacher in-Urdu Mandal Prajaparishat School, Porumamilla Raod, Badvel Town & Mandal, R/Door No.7-1-218/6, Gandhi Nagar, Sidhout Road, Badvel Town & Mandal, YSR Kadapa District, A.P. **...Respondents/Defendant**

ప్రకటన

ఈ నెంబరు దావాలో ప్రతివాది అయిన టి.సుదర్శనం అను నీవు రాజశ్రీ కోర్టు వారి సమన్లు/నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందు వలన రాజశ్రీ కోర్టు వారి ఆదేశాల మేరకు ఈ ప్రకటన ద్వారా నీకు తెలియజేయడం ఏమనగా నీవు పైదావాలో హాజరు అగుటకు గాను 13.09.2023తేదీన వాయిదా ఉంటున్నది. పై తేదీన ఉదయం 10.30గం॥లకు నీవు పై తెలిపిన కోర్టు నందు హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల నీవు గానీ లేక నీ తరపు లాయర్ గాని ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనంతట నిన్ను ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేది:13.09.2023.
//By Order of the Court//
మొగలి నాగరాజు
అడ్వకేట్, కడప.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE: KADAPA.
G.W.O.P No. 21/2023

(In the matter of application Under Sec.7, 10,15, 17 and r/w 29 of Guardian and Wards Act, 1890 for appointment of the petitioner as a guardian with respect of the person and property of minors 1. Uppu Venkata Sai Dinesh, Aged about 6 years, 2. Uppu Venkata Sai Deepthi, aged about 6 years and permission for sale of property).
1. UPPU VENKATA SAI DINESH,
2. UPPU VENKATA SAI DEEPTHI,
3. UPPU SRIDEVI
...Petitioners No.1 to 3
(The both Petitioners 1 and 2 are Minors Rep. by Their mother Uppu Sridevi, Uppu Sridevi as a Natural Guardian petitioner No.3.)
Vs
-NIL- **...Respondent**

NOTICE

The above petitioners are filed the above petition to declare as guardian to the person and property of the share of said her minor son and daughter. If any body has objection they may appear on 03-10-2023by 10.30 a.m. before the above Hon'ble Court and raise objections, otherwise orders will be passed according to law.

SCHEDULE

Kadapa district, Kadapa urban sub-division, Kadapa Municipal corporation area 6th Ward, Near Sai Baba Temple, vacant site details:-
Nagarajupalli village fields :-
Circar punji D. No. 266 out of Ac. 1.24 cents, out of Ac.0.44 cents, out of Ac. 0.02 cents 350 Sq. Links having plot No. 5, having vacant site boundaries:
East : Road, West : S. Aziz purchased south side vacant site, In Plot No.3., North : Vacant site of plot No.4, South : House in D.No. 6/1216-A and compound wall, after that Ratha.
Item No. 1
East - West : from the northern side 56 links or 11.32 meters. East –West: From the southern side 56 links or 11.32 meters. North – South : From eastern side 24 links or 4.85 meters.
North–South: From west side 24 links or 4.85 meters.
The adjacent of western side Having measurements 65.05 Sq. yards vacant site.
Item No. 2
East- West : from the northern side 50 links or 10.11 meters., East–West: From the southern side 50 links or 10.11 meters., North–South: From eastern side 20 links or 4.04 meters., North – South : From the western side 20 links or 4.04 meters.
Having measurements 48.4 Sq. yards vacant site. In the above 2 items total extent of 113.45 Sq. yards vacant site and all easement rights.

//By Order of the Court//
M. GANGA SEKHAR,B.A., L.L.B.,
M.B. PRABHAKAR, B.Com., L.L.B.,
Advocates, Kadapa.